# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 02  సంచిక : 213  ఆదివారం  12- 04 - 2026  పేజిలు : 4  వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## టీడీపీ కార్యకర్తల ఆర్థిక బలోపేతం కోసం

# సీఎం కొత్త ప్లాన్..



**అమరావతి, ఏప్రిల్ 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి జు3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు.

**టీడీపీ ఓటు బ్యాంక్ పెరగాలి: సీఎం**

'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం జు3 ప్రొగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్‌తో ముచ్చటించిన మోదీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

2లో



## చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈరోజు(శనివారం) విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. 900 మంది పిల్లలను రక్షించాం.. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు

2లో

### బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే

# శాంతి భద్రతలు:



**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## వైఎస్సార్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారు: - ధూళిపాళ్ల నరేంద్ర



2లో



**తప్పిన పెను ప్రమాదం..**

## బస్సులో అగ్నిప్రమాదం..

**విశాఖపట్నం, ఏప్రిల్ 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖపట్నంలోని పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక ఆటోనగర్‌లో త్రుటిలో ఓ పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సులో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభ

2లో

# రాష్ట్రపతి తో భేటీ

## కానున్న మంత్రి లోకేశ్..



2లో




# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కానున్న మంత్రి లోకేశ్..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి ఇటీవల పూర్తి చట్టబద్ధత లభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రతో అమరావతి రైతులు, ఏపీ ప్రజల కల నెరవేరింది. రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని కూటమి నేతలు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కలవనున్నారు. సోమవారం నాడు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి ముర్ముతో భేటీ కానున్నారు. రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ ఆమోదం తెలపడంపై ఏపీ ప్రజల తరఫున కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఆమెకు అమరావతి విశిష్టతలు తెలియజేసే బుక్ లెట్‌ను అందజేయనున్నారు.ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతే అంటూ సభ్యులు తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయ సభలకు రాష్ట్ర ప్రభుత్వం పంపింది. అనంతరం లోక్ సభలో ఏప్రిల్ 1న బిల్లు చర్చకు రాగా దాదాపు అన్నీ పార్టీలు మద్దతు తెలిపాయి. మరుసటి రోజున రాజ్యసభకు బిల్లు వెళ్లగా అక్కడా గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ఏప్రిల్ 6న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీన్ని పరిశీలించి ఆమోదించారు. అదే రోజు రాత్రి 10 గంటల కల్లా గెజిట్ నోటిఫికేషన్ సైతం వెలువడింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం సబ్ సెక్షన్–2లో రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ విడుదల చేసింది. దీంతో అమరావతి శాశ్వత రాజధానిగా కేంద్రస్థాయిలో చట్టబద్ధ రక్షణ లభించింది.

# పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్‌తో ముచ్చటించిన మోదీ

కొద్దిసేపు సంభాషించుకున్నారు.తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తుంటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు.

# వైఎస్సార్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారు: ధూళిపాళ్ల నరేంద్ర

గుంటూరు జిల్లా, ఏప్రిల్ 11: వైసీపీ నేత బొత్స సత్యనారాయణ కన్నీటికి కారణం ఏంటో చెప్పాలని టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు. గతంలో బొత్స చేసిన వ్యాఖ్యలను కప్పిపుచ్చుకోవడానికే ఈ కన్నీరు అంటూ ఆరోపించారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు జగన్ రెడ్డి ఎక్కడ ఉన్నారో స్పష్టంగా చెప్పాలన్నారు. ఆ సమయంలో జగన్ రెడ్డి చేసిన చర్యలు, తీసుకున్న నిర్ణయాలు ఏమిటో ప్రజల ముందు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వైఎస్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు జగన్ రెడ్డికి మాత్రమే లాభదాయకంగా మారాయని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ధూళిపాళ్ల హితవుపలికారు. ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంతాలు, విలువల ఆధారంగా పని చేయాలని స్పష్టం చేశారు. రాజకీయాల్లో హింసాత్మక చర్యలు సరికాదని హెచ్చరించారు. వైఎస్ చనిపోయినా, వివేకా చనిపోయినా, కోడి కేసు అయినా అన్నీ జగన్ రెడ్డికి మాత్రమే లబ్ధి చేకూర్చాయని వ్యాఖ్యానించారు. వైసీపీ విధ్వంసకర పోస్టులపై హైకోర్టులు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

# అందుకూరు కోసూరు రోడ్డు నిర్మించాలి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం** : పెదకూరపాడు నియోజకవర్గంలోని కోసూరు మండలంలో ఉన్న అందుకూరు కోసూరు రోడ్డును నిర్మించాలని ప్రజలు అంటున్నారు. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటే ప్రయాణికులకు నరక వేతన పడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి రోడ్డు నిర్మించాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు. నియోజకవర్గ హెడ్ కోటర్ పెదకూరపాడు గ్రామానికి క్రోసూరు నుండి రావాలంటే ఈ రోడ్డు అనుకూలమైనది. ఇది కచ్చితంగా వేయవలసిన రోడ్డు అని ప్రజలు తెలియజేశారు. నిత్యం ఈ రోడ్లో వాహనాలు రాకపోకలు ఎక్కువగా ఉంటాయి . తొందరగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీనియర్ నాయకులు సైతం అంటున్నారు.

# బస్సులో అగ్నిప్రమాదం..

వించింది. ఈ ఘటనతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు.

ఘటన వివరాలిలా..

ఆటోనగర్ ప్రధాన రహదారిపై బస్సు ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఇంజిన్ భాగం నుంచి పొగలు రావడం గమనించిన డ్రైవర్, అప్రమత్తమై వెంటనే వాహనాన్ని నిలిపివేశారు. మంటలు వేగంగా వ్యాపించకముందే డ్రైవర్ బస్సు నుంచి కిందకు దిగిపోయారు. చూస్తుండగానే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

సురక్షితంగా ప్రయాణికులు..

ఈ ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఉన్నప్పటికీ, డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి అందరినీ వెంటనే కిందకు దింపేయడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రయాణికులందరూ క్షేమంగా బయటపడటంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. నడి రోడ్డుపై బస్సు తగలబడుతుండటంతో ఆ ప్రాంతంలో కాసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. బస్సు నడుస్తుండగా సాంకేతిక లోపం లేదా షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగినట్లు పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది: అనిత

అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**చీరాల ఏప్రిల్ 11 (క్రైమ్ కౌంటర్):** కొత్తపేట మూడు రోడ్ల సెంటర్ నందు కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు..

ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి దృష్టిలో ఉంచుకొని దాతలు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,చలివేంద్రాలను ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చలివేంద్రం అనేది దాహాన్ని తీర్చడవే కాదు,మనసులను కలిపే మానవత్వపు చిహ్నం. ఒక గ్లాస్ నీరు కూడా ప్రాణాన్ని కాపాడగలదు అని అన్నారు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య . వేసవిలో ప్రజలకు మంచి నీరు అందించేందుకు కృషి చేస్తూ ముందుకు వచ్చిన నిర్వాహకులకు ధన్యవాదాలు,అభినందనలు తెలిపారు..

# జ్యోతీరావ్ ఫులే కి నివాళు లర్పించిన భాష్యం నరసయ్య

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** భారతదేశ ప్రధమ సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త ,జ్యోతీరావ్ ఫులే జయంతిని పురస్కరించు ఫులే చిత్రపటానికి పూలమాల వేసి శనివారం ఘన నివాళులు అర్పించారు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాష్యం నరసయ్య . పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గుంటూరు నియోజకవర్గ కార్యాల యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంతరంగిక సిబ్బంది నరిశెట్టి బాలరాజు, నరేష్ స్టాలిన్, నియోజకవర్గ మండల గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# షేక్ మాబుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు షేక్ మాబు మరణించగా ఆయన పార్థివ దేహానికి శనివారం నివాళులర్పించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, నీటి సంఘం అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ, బాల్రెడ్డి మాస్టారు, మరియు ముఖ్య నాయకులు ఉన్నారు.

# సత్తనపల్లి నియోజకవర్గంలో గజ్జల దూకుడు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం :** మర్రి వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడి గ్రామంలో మర్రి పరమేశ్వర్ రావు(లేటు) శివ లీలా ల కుమారుడు వీర మణికంఠ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి ,కళ్ళం విజయ్ భాస్కర్ రెడ్డి, కొర్లకుంట వెంకటేశ్వర్లు, చిలక జైపాల్ , దుగ్గెంపూడి రవిశంకర్ రెడ్డి , వేల్పుల వెంకటేశ్వర్లు, షేక్ సైదా , గుంటూరు రామకృష్ణ రెడ్డి, అల్లం వెంకట రెడ్డి, బొంతు వెంకట రెడ్డి, బొంతు సాంబిరెడ్డి, మర్రి పుర్నయ్య,చిదిపూడి బాపిరెడ్డి, గుంటూరు నతనెయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్తకు ఘన నివాళి.

**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి(జి.యం.కె)–** సంఘ సంస్కారానికి శ్రీకారం చుట్టిన వ్యక్తీ,సమాజం కోసం పాటుపడిన వ్యక్తీ మహాత్మా జ్యోతీరావు పూలే అని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ పేర్కొన్నారు.శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని పి.జి.ఆర్.యస్ సమావేశ మందిరములో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యములో మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబుతో కలసి మహాత్మా జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడ్డుతూ మహాత్మా జ్యోతీరావు పూలే జీవిత చరిత్ర, పోరాటాలు,లక్ష్యాలు అందరూ తెలుసుకోవాలన్నారు. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా అసమానతలు రూపు మాపుటకు ఆయన కంకణం కట్టుకున్నారన్నారు. మహిళలు చదువు లేకపోవడం వలనే గుర్తింపు పొందడం లేదని గుర్తించి తన జీవిత భాస్వామిని ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజం కోసం తీవ్రంగా కష్ట పడిన వ్యక్తి జ్యోతిరావు అని కొనియాడారు.బాల్య వివాహాల నిర్మూలనకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని బాలికా విద్యను ప్రోత్సాహించారన్నారు. శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని ప్రభుత్వ పండుగా నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు.మహాత్ముల జీవిత చరిత్రలు,బయో గ్రఫీలు ప్రతిఒక్కరూ చదివి స్ఫూర్తి పొందాలన్నారు.అన్ని వర్గాల ఉన్నతికి ప్రభుత్వము కట్టుబడి ఉందని తెలిపారు.అనంతరం పల్నాడు బస్టాండు వద్ద గల మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే అరవింద బాబు, జాయింట్ కలెక్టర్ సంజన సింహ ఇరువురు పూల మాలలు వేసి ఘన నివాలులర్పించారు.కార్యక్రమంలో నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు బిసి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# సంఘ సంస్కర్త, రచయిత,మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి దళితబహుజనఫ్రంట్ ఆధ్వర్యంలో



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ధర్మవరం గ్రామంలో ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే 199వ జయంతి కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ముందుగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావుపూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లా పూణే లో జన్మించారు.తండ్రి గోవిందరావుపూలే తల్లి చిమ్నబాయి మాలి కులమునకు చెందిన వారు పీస్వాల పరిపాలన కాలములో పూల వ్యాపారం చేయుట వలన ఇంటి పేరు పూలేగా పిలువబడింది.

19వ శతాబ్దానికి చెందిన భారతీయ సంఘ సంస్కర్త, సమాజంలోని కులవివక్ష మూఢ నమ్మకాలూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు స్త్రీ విద్య,దళిత మరియు బహుజనుల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలనం కోసం,అయన భార్య సావిత్రిబాయి పూలే తో కలసి సత్యశోదక్ సమాజాన్ని స్థాపించి,బాలికల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

గులాంగిరి పురోహిత్యం యొక్క బండారం సేద్యగాడి చేర్నాకోలా మొదలైన రచనలు సమాజం లోని వెనుకబడిన ప్రజలు,మహిళల అభ్యున్నతి కోసం, అయన చేసిన సేవలకు1888 సం. లో మహాత్మా (మహానుభావుడు ) అనే బిరుదు ను లివిరల్రావు క్రిష్ణజీవందేకర్ ప్రధానం చేసారు.కులరహిత లింగ సమానత్వం ఉన్న సమాజస్థాపనే అయన ఆశయం. 1890నవంబర్ 28న మహానుభావుడు మరణించారు.

ప్రతి ఒక్కరం ఆయన ఆశయ సాధన కోసం పాటు పడాలని దళిత బహుజనఫ్రంట్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె మధుసూదనరావు అన్నారు.ఈకార్యక్రమంలో కూడల దుర్గారావు, దుర్గ,నాగార్జున పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఏర్పాటుతో రెడ్ క్రాస్ సేవలు మరింత విస్తృతం

## చైర్మన్ బూదరాజు శశికిరణ్

**చీరాల ఏప్రిల్ 11 (క్రైమ్ కౌంటర్):** రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు రెడ్ క్రాస్ చైర్మన్ బూదరాజు శశికిరణ్ తెలిపారు. శనివారం స్థానిక రెడ్ క్రాస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కరోనా విపత్తు అనంతరం కొంతకాలం సేవా కార్యక్రమాలలో జాప్యం ఏర్పడినప్పటికీ, నూతన కార్యవర్గం ఏర్పాటుతో తిరిగి సేవలను యథావిధిగా పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. 1917లో భారతదేశంలో మొదటిసారిగా ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సేవలు ప్రారంభమైనట్లు గుర్తు చేశారు. చీరాల పేరాల ఉద్యమ సమయంలో ఆయన చీరాలకు వచ్చి, ఇక్కడి నుంచే జాతీయ స్థాయిలో రెడ్ క్రాస్ సేవలను విస్తరించారని తెలిపారు. అప్పట్లో చీరాల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల, మాతా–శిశు పోషణాలయం స్థాపించి అనేక సేవలు అందించిన విషయాన్ని వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అంబులెన్స్ సేవలను యథావిధిగా కొనసాగించడంతో పాటు, నామమాత్రపు రుసుముతో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు.ప్రతి నెల చివరి శనివారం ఉ చిత రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే, నిరుపయోగంగా ఉన్న రెడ్ క్రాస్ భవనాన్ని ఆధునికీకరించి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన వసిష్టా చేతుల మీదుగా పునఃప్రారంభం చేసినట్లు



తెలిపారు. త్వరలో రక్తనిధి కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించేందుకు సేవా భావం కలిగిన వారు సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ సూరంపల్లి తేజస్విని, ట్రెజరర్ తాడివలస కుమార్, సభ్యులు పసుపుల వందనం, జంగిలి వెంకట కృష్ణ, దమ్ము విజయ భాస్కర్, తడవర్తి చంద్రశేఖర్, పవన్ కుమార్, కాటి రామారావు, నారాయణం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటక రంగా అరంగేట్రం చేసిన స్వరూప్ రెడ్డి



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు బాపట్ల జిల్లా :** బాపట్ల జిల్లా చిన్నగంజాంకు చెందిన వర్ధమాన యువ కళాకారుడు గాలి బ్రహ్మ దత్తు స్వరూప్ రెడ్డి నాటక రంగంలోకి ఆరంగేట్రం చేశాడు.ఇటీవల పెద్దగంజంలో సత్య హరిశ్చంద్ర నాటకంలో వారణాసి హరిశ్చంద్రుడుగా నటించి తొలి పరిచయంలోనే అద్భుతంగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందాడు.స్పష్టమైన పద ఉచ్ఛరణ,సన్నివేశానికి తగిన అభినయం,ఆహార్యం,ఆంగికం, మృదువైన గాత్రం,సంగీత పరమైన గానం,సన్నివేశానికి తగిన నటనతో ప్రేక్షకుల హృదయాలను అలరించి, రంజింప చేసాడు.స్వరూప్ రెడ్డి ప్రముఖ రంగస్థల నటుడు రామ బ్రహ్మ రెడ్డి కుమారుడు.స్వరూప్ రెడ్డి వారి మామయ్య ప్రముఖ రంగస్థల నటుడు కీర్తి శేషులు కె.మొలకా రెడ్డి ని స్పూర్తిగా తీసుకొని వారి నాన్న ప్రముఖ రంగస్థల నటుడు జి.రామ బ్రహ్మరెడ్డి గారి శిక్షణలో హరిశ్చంద్రుడుగా నాటకరంగ ప్రవేశం చేశాడు.ఇతనికి సంగీత సహకారం స్వయంగా వారి సోదరుడు హేమంత్ రెడ్డి అందించడం ఇక్కడ విశేషం. గాత్రాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ, చిన్న చిన్న లోపాలను సవరించుకొని నిరంతర సాధన చేస్తే స్వరూప్ రెడ్డి భవిష్యత్ లో మంచి నటుడు అవుతారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. కళాకారుల కుటుంబం నుండి వచ్చిన స్వరూప్ రెడ్డి భవిష్యత్తులో అద్భుతంగా రాణించాలని ఆశిద్దాం.

# పూలే కి ఘన నివాళులర్పించిన గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** జ్యోతీరావ్ పులే కి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల భారతదేశ ప్రధమ సామాజిక తత్వవేత్త సంఘసంస్కర్త జ్యోతీరావ్ ఫులే జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఫులే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెస్టు లేకుండా తిరుగుతున్న సుధీర్ భార్గవ్ రెడ్డి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం :** సత్తనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. కార్యకర్తలు నాయకులు ఏ కార్యక్రమానికి ఆహ్వానించిన తప్పకుండా హాజరవుతున్నారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారు. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో సత్తనపల్లి నియోజకవర్గంలో గజ్జల దూకుడుని ఎవరు ఆపలేరని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బహిరంగంగా ప్రజలు కూడా అంటున్నారు.

# సేవా కార్యక్రమాలలో దూసుకుపోతున్న జూనియర్ కోడెలా





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉంటూ సేవా కార్యక్రమాలో దూసుకుపోతున్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూనియర్ కోడెలా . నరసరావుపేటలో మా హాస్పిటల్ లో డాక్టర్ కోడెల శివప్రసాదరావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు మరియు శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా శిబిరంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి జూనియర్ కోడెల చేతుల మీదగా ఉచితంగా కళ్లజోళ్లు అందించారు. ప్రజల ఆరోగ్యం కోసం జూనియర్ కోడెల ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మెచ్చుకో తగినవని ప్రజలు తెలిపారు.

# చీరాలలో పేదలకు అల్పాహారం పంపిణీ



**చీరాల ఏప్రిల్ 11(క్రైమ్ కౌంటర్):** పట్టణంలోని పేరాల బోసు బొమ్మ సెంటర్ వద్ద నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు, రిక్షా కార్మికులకు, భిక్షాటన చేస్తున్న వారికి ప్రతి నెల రెండవ శనివారం అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ నెల కార్యక్రమం కూడా శనివారం నిర్వహించగా, ప్రత్యేక అతిథిగా సామాజిక కార్యకర్త ఆర్కే శీలంను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని పేదలకు స్వయంగా అల్పాహారం పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని అభినందించారు. సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా ఆర్కే శీలం పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

– డాక్టర్ గోదా రమేష్ కుమార్.



క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)– మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకను శనివారం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముందుగా స్థానిక పల్నాడు రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలోని గొప్ప సామాజిక సంస్కర్త, విద్యావేత్త, రచయిత, మహిళా విముక్తి యోధుడు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు అని జ్యోతిరావు పూలే ఆ కాలంలో శూద్రులకు విద్య నిషేధం ఉన్నప్పటికీ,తన తండ్రి ప్రోత్సాహంతో ఇంగ్లీష్ స్కూల్ లో చదివి పాశ్చాత్య విద్య ఆయనలో సామాజిక సమానత్వం,న్యాయం, స్వాతంత్రం వంటి ఆలోచనలను పెంచిందని మహిళా విద్య వారి ఆత్మగౌరవానికి పునాదిరాయి వంటిదని భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి 1848లో మొదటి బాలికల పాఠశాలను పూణేలో స్థాపించారని ఇది భారతదేశంలోనే మొదటి మహిళా పాఠశాల అని అన్నారు.శూద్రులు మరియు దళితుల హక్కుల కోసం పోరాడారని బ్రాహ్మణాధిక్యానికి వ్యతిరేకంగా సత్యశోధక సమాజం ను స్థాపించారని తెలిపారు.జాతి వివక్ష నిర్మూలన,సమాన హక్కులు, విద్యావకాశాలు, మహిళా విముక్తి,బాల్యవివాహం, విధవ వివాహ నిషేధం వంటి దుష్ప్రవర్తనలకు వ్యతిరేకంగా ప్రచారం చేశారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా నాయకులు అమ్మ జిలానీ,అంబడిపూడి నాగ భూషణం,కె కె తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను కొనసాగిద్దాం ఎమ్మెల్యే తెనాలి







క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : ఫిరంగిపురం గ్రామంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో పాల్గొని,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే భారతదేశంలో గొప్ప సామాజిక సంస్కర్త అని ఆయన సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి జీవితాన్ని అంకితం చేశారని ముఖ్యంగా బీసీ ,ఎస్సీ, ఎస్టీ వంటి వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు పూలే అని అన్నారు.,. కులవ్యవస్థను వ్యతిరేకించి సమానత్వం కోసం నిరంతరం కృషి చేశారని,ఆయన విద్యే సమాజ అభివృద్ధికి మూలం అని నమ్మారు. అందుకే పేద మరియు వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య అందించడానికి పాఠశాలలు ప్రారంభించి ఆయన భార్య సావిత్రిబాయ్ పూలే తో కలిసి బాలికల విద్యకు మార్గం చూపించారని అన్నారు. బిసిల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అపారమైనవి. ప్రతి మనిషికి సమాన హక్కులు ఉండాలని ఆయన బోధించారు. చివరిగా, జ్యోతిరావ్ పూలే గారి ఆలోచనలు మనకు మార్గదర్శకంగా ఉండాలని . ఆయన చూపిన దారిలో మనం నడిస్తే సమాన సమాజం నిర్మించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లాస్మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...

### అందర్నీ ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి న్యూస్ కల్వకుర్తి:– స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల నందు క్లాస్మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర యొక్క వ్యాసరచన ఉపన్యాస పోటీలను డ్రాయింగ్ సంస్కృతిక కార్యక్రమా ల పోటీలను నిర్వహించడం జరిగింది పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎం జె పి బాయ్స్ కల్వకుర్తి పాఠశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ మరియు క్లాస్మేట్ క్లబ్ సభ్యులు డివిజన్ ప్రెసిడెంట్ పి రాజేందర్. డిస్టిక్ సెక్రెటరీ లక్ష్మీనరసింహారావు. డిస్టిక్ సెక్రెటరీ శోభన్ బాబు. బహుమతులను అందజేయడం జరిగింది.

పాఠశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను విద్యార్థులుగా మీరు భవిష్యత్ తరాలకు అందజేయాలని మరియు క్లాస్మేట్ క్లబ్ వారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయం ధన్యవాదాలు తెలిపారు.క్లాస్ మెంట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాలకు పాఠశాల నెలకొల్పారని విద్య ద్వారానే మన యొక్క ఆశయం నెరవేరుతుంది విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. బహుమతుల దాత గుండ్ల రేవంత్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ కల్వకుర్తి సభ్యులు శనివారం జరిగిన కార్యక్రమాలకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో క్లాస్ మెంట్ క్లబ్ జిల్లా కార్యదర్శి, లక్ష్మీనరసింహారావు శోభన్ బాబు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పెదకూరపాడు నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం క్రోసూరు లో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి



క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు గారు పాల్గొని జ్యోతి రావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.లిఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే 199వ జయంతి వేడుకలు...

క్రోసూరు. ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కోసూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిలక శ్రీకాంత్ నాయకత్వంలో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొని పూలే చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో అనగారిన వర్గాల వారి అభ్యున్నత కోసం. విద్యారంగంలో తీసుకొచ్చిన మార్పులు సమాజానికి దిశనిర్దేశం చేశాయని మహిళల విద్యకు ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అంతేకాకుండా పూలే సమానత్వ కోసం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడినారు యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని తెలియజేసినారు. జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిలక శ్రీకాంత్. మండల పార్టీ అధ్యక్షులు అప్పారావు. ఎంపీపీ పెరుమాళ్ళపల్లి కోటయ్య. జడ్పిటిసి షేక్ జమీల గఫూర్. గార్లపాటి దాసు. చిలకా భాస్కర రావు. ఎంపీటీసీలు చిలక ప్రసన్న రవి. కంభంపాటి నాగయ్య. దుగ్గి చినబాబు. చిలక దాసయ్య. అనుముల కోటిరెడ్డి. తిప్పిరెడ్డి అప్పిరెడ్డి. సోము మస్తానరెడ్డి. కొండవీటి కోటేశ్వరరావు. పోతురాజు శ్రీను. షేక్ అబ్దుల్ ఖాదర్. హసన్బాద్ ముస్తఫా. షేక్ బాజీ. షేక్ అల్లా. తెల్ల మేకల అంజి. లేళ్ల చిరంజీవి. కొూరి వెంకట్రావు. పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : అచ్చంపేట మండలం రోకలిగుంటవారిపాలెం గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్కూటమి నాయకులతో కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే.అణగారిన బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అన్న ఎమ్మెల్యే.పూలే మహిళలకు విద్య అందించి సమానత్వ సమాజానికి కృషి చేశారన్న ఎమ్మెల్యే. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్న ఎమ్మెల్యే. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు చిగురుపాడు సర్పంచ్ గంధం కోటేశ్వరరావు, ఎడ్లపల్లి బుచ్చిబాబు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే 199వ జయంతి వేడుకలు...

క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు క్రోసూరు. ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కోసూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిలక శ్రీకాంత్ నాయకత్వంలో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొని పూలే చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో అనగారిన వర్గాల వారి అభ్యున్నత కోసం. విద్యారంగంలో తీసుకొచ్చిన మార్పులు సమాజానికి దిశనిర్దేశం చేశాయని మహిళల విద్యకు ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అంతేకాకుండా పూలే సమానత్వ కోసం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడినారు యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిలక శ్రీకాంత్. మండల పార్టీ అధ్యక్షులు అప్పారావు. ఎంపీపీ పెరుమాళ్ళపల్లి కోటయ్య. జడ్పిటిసి షేక్ జమీల గఫూర్. గార్లపాటి దాసు. చిలకా భాస్కర రావు. ఎంపీటీసీలు చిలక ప్రసన్న రవి. కంభంపాటి నాగయ్య. దుగ్గి చినబాబు. చిలక దాసయ్య. అనుముల కోటిరెడ్డి. తిప్పిరెడ్డి అప్పిరెడ్డి. సోము మస్తానరెడ్డి. కొండవీటి కోటేశ్వరరావు. పోతురాజు



శ్రీను. షేక్ అబ్దుల్ ఖాదర్. హసన్బాద్ ముస్తఫా. షేక్ బాజీ.షేక్ అల్లా. తెల్ల మేకల అంజి. లేళ్ల చిరంజీవి. కొూరి వెంకట్రావు. పాల్గొన్నారు.

# క్రైం కౌంటర్ ప్రకాశం



## కంభం పరిధిలో చీఎ-544ణ పై ప్రత్యేక డ్రైవ్ అనధికార ాజుణ లైట్ల తొలగింపు







క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....జిల్లా ంజూ ఆదేశాల మేరకు కంభం ంఱ శివరామ కృష్ణ రెడ్డి పరిధిలోని చీఎ-544ణ రహదారిపై ట్రావెల్స్ బస్సులు మరియు వాహనాలలో అమర్చిన అనధికార ాజుణ లైట్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్ సందర్భంగా వాహనాలను సమగ్రంగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన ాజుణ లైట్లను అక్కడికక్కడే తొలగించి ధ్వంసం చేశారు.అధికారులు డ్రైవర్లకు ట్రాఫిక్ మరియు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలనే సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా అధిక కాంతి వెలువరించే లైట్ల వినియోగాన్ని నివారించాలని హెచ్చరించారు.

ఈ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు రహదారి భద్రతను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు...

## బొడ్డు వారి ప్రధాన వేడుకల్లో పాల్గొన్న దారపనేని





పామూరు, ఏప్రిల్ 11, క్రైం కౌంటర్ కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామ వాస్తవ్యులు బొడ్డు వెంకటేశ్వరరావు శ్రీమతి రవీంద్రమ్మ దంపతుల ప్రథమ పుత్రుడు చిరంజీవి వినోద్ కుమార్, సి ఎస్ పురం మండలం కోవిలంపాడు గ్రామ వాస్తవ్యులు ఎలుక వెంగయ్య శ్రీమతి వరలక్ష్మీ దంపతుల ప్రథమ పుత్రిక లక్ష్మీ సౌభాగ్యవతి వెంకట నాగమణి ల వివాహ వేడుకల సందర్భంగా శనివారం జంగాలపల్లి గ్రామంలో ప్రధాన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రధాన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వరుడు వినోద్ కుమార్ ను అక్షంతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ సభ్యులు చెనికల పెద మాల కొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి సీనియర్ నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, మానం వెంగళరావు (రెడ్డి) చెనికల కొండయ్య (పెద్దాయన) చెనికల ప్రభాకర్, బొడ్డు దానమయ్య, చెనికల రసూల్ అండ్ సన్స్, బొడ్డు సుధాకర్, తిరివీధి చంద్ర, బొడ్డు బ్రదర్స్, చెనికల బ్రదర్స్, మానం బ్రదర్స్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని




పామూరు, ఏప్రిల్ 11, క్రైం కౌంటర్ కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి. వినోద్ కుమార్ ను శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ పామూరు పట్టణంలో ప్రధానమైన ట్రాఫిక్ సమస్యను నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, మండలంలో డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద నిఘా ఏర్పాటు చేయాలని, శాంతి భద్రతలను పరిరక్షించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వినోద్ కుమార్ ను కోరారు. మోపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.





క్రైమ్ కౌంటర్ న్యూస్ .... ప్రకాశంజిల్లా ...ఒంగోలు జిల్ల్ూా= పార్టీ ఆఫీసులో మహాత్మా జ్యోతి రావు పూలే 199 వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న దర్శి మీూా , ప్రకాశంజిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ , మాజీ మంత్రివర్యులు సంతనూతలపాడు ఇంచార్జ్ మేరుగ నాగార్జున , రాష్ట్ర కార్యదర్శులు కె. ఆదెన్న , బొట్ల రామారావు , కె. వి. రమణా రెడ్డి , వై. వెంకటేశ్వర రావు ,ాణజజ బ్యాంక్ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య ,కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి ,జిల్లా దీజ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.....

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,మహిళా విద్యకు ప్రాధాన్యం ఇచ్చి సమాజ మార్పుకు బలమైన పునాది వేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే అని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం మరియు ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, కుల వివక్షను నిర్మూలించేందుకు విద్యనే ప్రధాన ఆయుధంగా భావించి ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. అలాగే, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే సహకారం అపారమని, ఇద్దరూ కలిసి మహిళల విద్యాభివృద్ధికి మార్గదర్శకులయ్యారని కొనియాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక, రాజకీయ చైతన్యానికి పూలే గారి ఆలోచనలు ఎంతో ప్రేరణగా నిలిచాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు పూలే ఆశయాలను కొనసాగిస్తూ బడుగు వర్గాల అభివృద్ధి కోసం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు.





## సేవా దృక్పథంలో ఆయనకు లేరెవరు సాటి.. కల్లూరి రాజారెడ్డి

పామూరు, ఏప్రిల్ 11, క్రైం కౌంటర్ మార్కాపురం జిల్లా పామూరు లో రవణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డా పి మల్లికార్జునరెడ్డి .ఎముకలు, కీళ్ల వ్యాధుల వైద్య నిపుణులుగా వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే ఆయనకు పేదలంటే ప్రాణం. ఆయనకు వచ్చిన మొత్తంలోనే యువ సముద్రం ఫౌండేషన్, నెక్స్ జెన్ రోబోటిక్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు ఉచితంగా వైద్యం అందించడం ఆయన ప్రత్యేకత. అంతేకాదు ట్రస్ట్ ద్వారా ఉచిత అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించడం ఆయన దాన, జాలి గుణసుడు అని చెప్పుకోక తప్పదు. అందులో భాగంగా శనివారం పామూరులో పోలీస్ స్టేషన్ సమీపన ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేద ప్రజల మన్ననలను పొందారు. ఈ సందర్భంగా ఉదయగిరి వైసీపీ యువ నాయకులు కల్లూరి రాజారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మల్లికార్జున రెడ్డి ఇప్పటికీ పలుచోట్ల సుమారు 25 కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారని,15 కు పైగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. వైద్యం పేరుతో దోచుకుండే డాక్టర్లు చూసాం కానీ క్యాంపు ల ద్వారా ఉచిత వైద్యం,ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం ఆయనకు ఎవరూ లేరు సాటి అన్నారు.

## అంగరంగ వైభవంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా జన్మదిన వేడుకలు



క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....ఒంగోలు పట్టణంలో..

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా జన్మదిన వేడుకలు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శాలువాలతో, పూలదండలతో ఘనంగా సత్కరించ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర రైతు ఉద్యమ నాయకులు చుండూరి రంగారావు ప్రత్యేకంగా పాల్గొని సైదాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, వేణు రాజు, రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు సయ్యద్ రఫీ, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, బిసి, మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మనం ప్రసన్న రాజు, సుబ్బారావు, షేక్ మహబూలి, జిల్లా బీసీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రుకుంట సుబ్బారావు, రైతు నాయకులు గోపాల్ రెడ్డి, శ్రీనివాసరాజు, చంద్రశేఖర్ రెడ్డి, చెన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లు పైన మధు,జాకబ్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ తదితరులు సైదా కు శాలువాలు , పూలదండలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.....

# మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘన నివాళులర్పించిన.. బి టి ఏ నాయకులు



పామూరు, ఏప్రిల్ 11, క్రైం కౌంటర్ భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడటైన జ్యోతీబా పూలే 199 వ జయంతి సందర్భంగా పామూరు మండల బహుజన టీచర్ అసోసియేషన్ నాయకులు మెడ బలిమి ముసలయ్య, జమ్ముల శ్రీనివాసులు, తోట రమేష్, తోదేటి వెంకటేశ్వర్లు, బచ్చల కోటేశ్వరరావు, లు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోట మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందింది. 13 ఏళ్ళ ప్రాయంలో జోతిరావ్‌కి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగిందివిద్యాభ్యాసం పూర్తయినతర్వాత ఆయన తన కుటుంబవ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు.1848లో జరిగిన తన స్నేహితుడి వివాహంలో పూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపటై పోరాడాలని నిశ్చయించుకున్నాడు,కుల విధానాలను భూస్వామ్య పెత్తందారీ వర్గాలను వ్యతిరేకించాడు. జ్ఞాన సంపద అందరికీ అవకాశం ఇవ్వక పోవడానికి ఆయన అభ్యంతరం తెలిపాడు.ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చటైతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో "బాలహత్య ప్రధిబంధక్ గృహ" స్థాపించి, వితంతువులటైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు.కుల, మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించేవారు, 1891లో ప్రచురించిన సార్వజనిక్ ధర్మపుస్తక్ మత, సాంఘిక విషయలపటై పూలే అభిప్రాయాలను తెలియచేస్తుంది. ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించాడు. 1879 చివర్లో 'దీనబంధు' వారపత్రికను ముంబయిలో స్థాపించాడు. దీనిలో రటైతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవారూ, సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. మహిళల అభ్యున్నతికోసం చేసినకృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ పూలే 1890 నవంబరు 28న కన్నుమూశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల రామయ్య పాల్గొన్నారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ ..మార్కాపురం జిల్లా....మార్కాపురం పట్టణ. పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధవి గ్రాండ్ హోటల్లో డిస్టిక్ టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ కోటి నాయక్ సమాచారం మేరకు మార్కాపురం రూరల్ ఎస్సై, అర్ధవీడు ఎస్ఐ, సిబ్బందితో రైడ్ చేయగా పేకాటాడుతున్న 17 మందిని అదుపులో తీసుకొని వారి వద్ద ఉన్న 63,750 రూపాయలను స్వాధీనం.......

# రైతు సంఘం 90వఆవిర్భావ దినోత్సవ వేడుకలు

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,మండల పరిధిలోని కోవూరు గ్రామంలో గల వలేటివారి పాలెం లో రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె వీరారెడ్డి, సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి. సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను కందుకూరు రైతు సంఘం అధ్యక్షులు ఓలేటి అక్కయ్య ఆవిష్కరించారు. అనంతరం రైతుల ఉద్దేశించి వీరారెడ్డి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్లో మన రాష్ట్రానికి చెందిన ఆచార్య ఎన్జీరంగా రైతు సంఘం ఏర్పాటు లో ప్రధాన పాత్ర పోషించాడని అన్నారు. అనంతరం రైతుల పక్షాన 90 దశాబ్దాలుగా అలుపెరగని ఉద్యమాలు చేసిందని ఫలితంగానే మన ప్రాంతంలో పొగాకు బోర్డులు ఏర్పాటు అయ్యి రైతులు పొగాకు విక్రయించగానే బ్యాంక్ ఖాతాలో నగదు పడుతుందని అంతకుముందు వ్యాపారులు గ్రామాలకు వచ్చి పొగాకు కొనుగోలు చేసి నగదు చెల్లించని సందర్భాలు, రైతులను మోసం చేసిన సందర్భాలు అనేకం కలవని అన్నారు. మరో వైపు వ్యవసాయాన్ని వదిలి రైతుల పిల్లలు ఇతర మార్గాల ద్వారా జీవనం సాగించటం రైతుల దుస్థితికి నిదర్శనం అని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయం చేసే యువకులకు పిల్లలను ఇచ్చే వారే రాష్ట్రంలో కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని ప్రకటనలు చేస్తూ వాస్తవ రూపంలో వ్యాపారవేత్తలకు అండగా ఉంటున్నాయని లక్షల కోట్లు బ్యాంకులకు వారు



కార్పొరేట్ కంపెనీలు ఎగనామం పెట్టిన ఏమి అనకుండా మాఫీ చేస్తున్నారని, రైతు పదివేల రూపాయలు అప్పు ఉన్న దారుణంగా బ్యాంకుల్లో ఎవరు ఇస్తున్నారని ఈ తేడాను రైతులు గుర్తించి తమ కుటుంబాలు బిడ్డల భవిష్యత్తు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బోసి సురేష్ బాబు మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు పదివేలు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, శ్రీరామ్ మూర్తి, మాలకొండయ్య, శివయ్య, రాంబాబు, కోటేశ్వరరావు, ఓలేటి బాలకృష్ణ, ఓలేటి నరసింహ, గుండవరపు రమేష్, నల్లమోతు రమేష్, కల్వకూరి మాలాద్రి, ఓలేటి మధు తదితరులు పాల్గొన్నారు.




# ధార్మిక సదస్సు

వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి, పోకూరి మాల్యాద్రి మండలంలోని మాలకొండలో కొలువుతీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ., హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధార్మిక సదస్సు శనివారం జరిగింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ధర్మ పరిరక్షణ ట్రస్ట్ బాధ్యులు విశ్రాంత ఐఏఎస్., అధికారి దాసరి శ్రీనివాసులను దుశ్యాలువాకప్పి ఘనంగా సత్కరిస్తున్న విశ్రాంత పంచాయతీరాజ్డి ఈ ఈ మంచిరాజు వెంకట మురళీమోహన్, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. మాధవరావు, ఆర్ వి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే 119 వ జయంతి పిలుపు




క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,సామాజిక న్యాయ ఉద్యమ పితామహుడు 19వ శతాబ్దపు శూద్రుల, అతి శూద్రుల ప్రవక్త, మహర్షి, మహాత్యాగి, మానవతావాది, కర్మయోగి, క్రాంతి దర్శకుడు సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా, సామాన్యుడికి సామాజిక న్యాయం కోసం, మహిళల ఆత్మగౌరవం కోసం, నిరంతరం పోరాటం సలిపిన మహాయోధుడు మహాత్మ జ్యోతిభా పూలే జయంతి సందర్బంగా స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ అధ్యక్షతన జయంతి సభ శనివారం జరిగిశీది. ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే ప్రతిపాదించిన సామాజిక సిద్ధాంతం మీద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని సమాజంలో అణగారిన అట్టడుగు వర్గాల కోసం పనిచేసిన జ్యోతిబాపూలే ఆచరణవాది అని కొనియాడారు. మహిళల విద్యను ప్రోత్సహించాలనే సంకల్పంతో తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి ఉపాధ్యాయురాలును చేసి బాలికలకు అణగారిన వర్గాలకు విద్య నేర్పిన మహానుభావుడు జ్యోతిబాపూలే అని అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలేకు భారతరత్న పురస్కారం అందివ్వాలని, మహాత్మ జ్యోతిబాపూలే జన్మదినోత్సవాన్ని అధికారిక సెలవు దినంగా ప్రకటించి ఆ మహనీయుల దంపతులను గౌరవించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని దళిత బడుగు బలహీన బహుజన వర్గాలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి బద్దిపూడి జయరాం, జిల్లా ఇంటలెక్చువల్ అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,జిల్లా మున్సిపల్ వింగ్ సెక్రెటరీ నగల్ల నారయ్య, ఇన్ టెక్యువల్ జిల్లా నాయకులు చక్కా సింగయ్య,పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి,గల్లా వెంకటేశ్వర్లు ,బీసీ సెల్ నాయకులు కరేటి సుబ్బారావు, చింతలపూడి సురేష్, చింతలపూడి సుధాకర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గేరా.మనోహర్, ఎస్సీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి జంగిలి సుబ్బారావు, ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ రహీం, బీసీ సెల్ నాయకులు ద్రోనాదులు మణిబాబు, యాదనబోయిన హరిబాబు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి,నియోజకవర్గ అంగన్వాడి విభాగం అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు కొత్తగొర్ల వసంత, తన్నీరు ధరణి,వరలక్ష్మి, ఆదాంబీబీ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన నమోదు సమయం లో ఖచ్చిత సమాచారాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలి!

### ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సంచారం సేకరించాలి!

### తహసీల్దార్ రాజేష్ పిలుపు



సింగరాయకొండ క్రైం కౌంటర్ ప్రతినిధి,జాతీయ జనగణన నమోదు చేసే సిబ్బంది వివరాలను సేకరణ నమోదు సమయం లో అప్రమత్తంగా ఖచ్చితత్వం తో స్నేహపూర్వకంగా వివరాలను నమోదు చేయాలని తహసీల్దార్ ఎన్ వి బి రాజేష్ మొదటి బాచ్ లో శిక్షణ పొందిన సిబ్బందికి పిలుపు ఇచ్చారు. జాతీయ జన గణన మొదటి బాచ్ శిక్షణ ముగింపు సందర్భంగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన గణన నమోదు చేసే సిబ్బంది మొబైల్ యాప్ లో వివరాలను నమోదు చేసే సమయం లో తగిన జాగ్రత్త తీసుకోవాలని ప్రజలు చెప్పిన వివరాలు సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని కోరారు.ఎక్కడ ఎవరు అశ్రద్ధ చేయవద్దని శిక్షణ లో, క్షేత్ర స్థాయి నమోదు లో సమాచార సేకరణ విధానాల అమలు లో జాగ్రత్త వహించాలని కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయ మణి మాట్లాడుతూ

మండలంలో నిర్వహిస్తున్న జనాభా లెక్కల సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో మొదటి బ్యాచ్ శిక్షణ విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. శిక్షణ తరగతులను పరిశీలించిశిక్షకులు అవగాహన పొందిన శిక్షణలో అన్ని మెలకువలను పాటించాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో గ్రామస్థులతో సాన్నిహిత్యంగా మాట్లాడి ఖచ్చితమైన గణాంకాలను నమోదు చేయాలని, ఎక్కువమంది ప్రజలు స్వీయ గణన చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.విద్యానగర్ ప్రాంతంలోని కొన్ని గృహాలను సందర్శించి శిక్షణ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఏ ఎస్ ఓ శ్రీనివాసులు, క్షేత్ర స్థాయి శిక్షకులు అరిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే 119 వ జయంతి పిలుపు

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,అణగారిన వర్గాల అభ్యున్నత కోసం అలుపెరగని పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారుడు నిత్య స్ఫూర్తి ప్రదాత అయిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తున్న కందుకూరు యాదవ ఉద్యోగులు కందుకూరు కోవూరు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ఉద్యోగులు పెరుగు ప్రసాదరావు గారు, పేయల రాధాకృష్ణ, పిగిలి కృష్ణయ్య, కొల్లిబోయిన చంద్రశేఖర్ కసుబిసు వెంకటేశ్వర్లు మద్దిరంగారావు పెరుగు శ్రీనివాసులు మట్లే మాధవరావు అరే బోయిన వెంకటేశ్వర్లు పెరుగు శంకర్ పిగిలి కొండయ్య, పసుపులేటి గంగయ్య , పాల్గొన్నారు.



క్రైం కౌంటర్
విజయవాడ

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన వైయస్సార్సీపీ నాయకులు.



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11(క్రైం కౌంటర్ డెస్క్):** ఇబ్రహీంపట్నంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ గాంధీ బొమ్మ వద్ద సమ సమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటం చేసిన దార్శనికుడు అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు లింగ వివక్షత లేకుండా మహిళలకు కూడా విద్య అవసరం అని భావించి వారి జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన చదువుల సూరీడు మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు మైలవరం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జోగి రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలతో అలంకరించి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఆయన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శాలను తుచ తప్పకుండా పాటించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారుఅలాగే బడుగు బలహీన వర్గాలకు చెందిన ఐదుగురుకి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి గౌరవించిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మాజీ మంత్రి జోగి రమేష్ సందర్భంలో చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ది ఉంటే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఓసి ముఖ్యమంత్రి ఉంటే మరలా ఓసి ఉప ముఖ్యమంత్రి ఉండటం ఏంటని ? దేశ చరిత్రలో ఇంతటి వివక్షత ఎప్పుడూ ఎక్కడా చూడలేదని న్యాయంగా ఐతే బీసీలకు ఉప ముఖ్యమంత్రి కేటాయించాలని డిమాండ్ చేశారు బీసీలకు అన్యాయం చేసిన ఈ కూటమి మరలా అధికారంలోకి రావడం కల అని అని అన్నారు. బీసీలను ఆదరించిన జగనన్న రాక కోసం బడుగు బలహీన వర్గాలకు చెందిన అగ్ర వర్ణాలలో పేదలు మధ్యతరగతి కుటుంబాలు ఎదురు చూస్తున్నారు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు అభిమానులు విశేషంగా పాల్గొన్నారు.

# బ్రేక్ ఫెయిల్ అయి బోల్తా పడిన ట్యాంకర్..

## నుజ్జైన కార్.. ప్రయాణీకుల పరిస్థితి విషమం..



**ఎన్టీఆర్ జిల్లా,కీసర టోల్గేట్,ఏప్రిల్ 11(క్రైం కౌంటర్ డెస్క్):** కంచికచర్ల మండలం కీసర టోల్ ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపు తప్పిన లారీ ఒక కారుపై బోల్తా పడిందని సమాచారం. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జయింది. కారులో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే విషయం తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న టోల్ ప్లాజా సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

# పల్లెపండుగతో గ్రామాలకు మహర్దశ...

## రూ.1.04 కోట్లతో రెడ్డిగూడెంలో సీసీ రోడ్లు పారంభం.. -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





**ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం,ఏప్రిల్ 11(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** **పల్లెపండుగతో గ్రామాలకు** మహర్దశ పట్టిందని, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడం హర్షించదగిన విషయం అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు.రెడ్డిగూడెంలో రూ.1.04 కోట్ల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రహదారులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ నిధుల సౌలభ్యత, సమస్యల తీవ్రతను బట్టి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లాలోనే పల్లెపండుగ 1, 2 కార్యక్రమాల్లో మన మైలవరం నియోజకవర్గంకు కేటాయించిన నిధులను సంపూర్ణంగా సద్వినియోగం చేశాం అని అన్నారు ఎన్ఆర్ఈజీఎస్ నుంచి నిర్దేశించిన వాటి కంటే ఎక్కువ నిధులు తెచ్చామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,పెద్దఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆటో లో ప్రయాణికుడు పోగొట్టుకున్న బ్యాగ్..

## 15నిమిషాల్లో నే ఆటో ని ఛేదించి బాధితుడికి బ్యాగును అప్పజెప్పిన ఇబ్రహీంపట్నం పోలీసులు..

**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 11(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి నుండి విజయవాడ వెళ్లేందుకు బ్యాగుతో ఆటో ఎక్కిన వ్యక్తి ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద ఆటోలో ఉన్న బ్యాగును మరిచిపోయి ఆటో దిగిపోయాడు, కొద్దిసేపటి తర్వాత ఆటోలో బ్యాగ్ మర్చిపోయినట్లు గమనించి, ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించి బ్యాగులో విలువైన వస్తువులు మరియు 15-పట్టుచీరలు ఉన్నట్లు బాధిత వ్యక్తి పోలీసులకు సమాచారాన్ని అందించాడు. వెంటనే స్పందించిన క్రైమ్ ఎస్ ఐ సేనాపతి శ్రీనివాసరావు తన బృందంతో కలిసి సీసీ కెమెరాల ఆధారంగా సీసీ ఫుటేజీలు పరిశీలించి 15 నిమిషాలలోనే ఆటోని గుర్తించి ఆటోలో ఉన్న బ్యాగును తిరిగి పోగొట్టుకున్న వ్యక్తికి అందజేశారు. సకాలంలో స్పందించి విలువైన వస్తువులతో పోగొట్టుకున్న బ్యాగును తిరిగి అప్పగించడంతో సదరు వ్యక్తి ఇబ్రహీంపట్నం పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా క్రైమ్ ఎస్ ఐ సేనాపతి శ్రీనివాసరావు వారి సిబ్బందిని ఇబ్రహీంపట్నం సిఐ సుబ్రహ్మణ్యం ప్రశంసించరు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ప్రజలకు నిరంతరం ఎటువంటి ఇబ్బంది కలగకుండా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి, అనుమానితులు మరియు చెడు నడత కలిగిన వ్యక్తులపై సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంచినట్లు ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం -

## టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ

## కార్యక్రమం లో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ,కొండపల్లి మున్సిపాల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు..







**ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ,ఏప్రిల్ 11(క్రైం కౌంటర్ డెస్క్):** ఆటోనగర్ లోని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయం లో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి పురస్కరించుకొని పూలే విగ్రహానికి టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని, కుల వివక్షను రూపుమాపడానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు.సమాజంలో మార్పు రావాలంటే విద్యే ప్రధాన ఆయుధమని పూలే నమ్మేవారని, ముఖ్యంగా మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్న మాటలను గుర్తుచేశారు. పూలే తన భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి, ఆమెను దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని, వారిద్దరూ తమ జీవితాలను సమాజ సేవకే అంకితం చేశారని పేర్కొన్నారు.అనంతరం టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు.సమాజంలో కుల వివక్ష ఉండకూడదని, అందరూ సమానమని ఆయన నమ్మిన సిద్ధాంతాలను వివరించారు.పూలే ఆలోచనల స్ఫూర్తితోనే ఎన్టీ రామారావు గారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, 'ద్వాక్రా' గ్రూపులు వంటి విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పూలే ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంస్కరణలు చేపడుతున్నారని పేర్కొన్నారు.? పూలే కి నిజమైన నివాళి ఆయన ఆశయాలను ప్రతి గ్రామంలోనూ కొనసాగించడమేనని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, చలసాని రమణ,జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మహమ్మద్ జైనుల్ అబిదిన్(అఫ్సర్), హయత్ ఖాన్, పామర్తి కిషోర్ బాబు, బత్తుల దుర్గారావు, కోనేరు రాజేష్, ఉప్పిడి రాము, దేవరపల్లి ఆంజనేయులు, మల్లెల రామకృష్ణ, బోయిన సుబ్రహ్మణ్యం, దోమకొండ రవికుమార్, దాసరి గాబ్రియల్, వాకా వెంకటేశ్వరావు గౌడ్, గొల్లపూడి నాగేశ్వరరావు,జాస్తి సురేష్, గుమ్మడి వెంకటేశ్వరరావు, తాడి బాబురావు, కొడాలి సోమేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# టోల్గేట్ దాటుతుండగా కారుపై పడిపోయిన సిమెంట్ ట్యాంకర్.

ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్ గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అటుగా వెళున్న ఓ బారీ సిమెంట్ ట్యాంక్ టోల్గేట్ దాటే క్రమంలో అదుపుతప్పి పక్కనే వెళ్తున్న ఓ కారుపై పడిపోయింది. హెవీ లారీ పడడంతో కారు మొత్తం నుజ్జునుజ్జయింది. ప్రమాదాన్ని గమనించిన టోల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు జేసీబీ సహాయంతో ట్యాంకర్ను కారు పై నుంచి తొలగించేందుకు ప్రయత్నాలు చేపాట్టారు. సరిగ్గా టోల్గేట్ వద్ద ప్రమాదం జరగడంలో టోల్ ప్లాజా సమీపంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్యాంకర్లో లోడ్ ఉండడంతో ట్యాంకర్ తొలగించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయితే కారులో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారన్న విషయంపై మాత్రం ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు. వాళ్ల పరిస్థితి ఏంటో అనేది ఇంకా తెలియదు.

# క్రైం కౌంటర్ సినిమా

ఆదివారం 12 ఏప్రిల్ 2026




## కలిసి 20 సినిమాలు.. అయినా ఆమెతో 30ఏళ్లు మాట్లాడని హీరో కృష్ణ..

తెలుగు చిత్రసీమలో సూపర్ స్టార్ కృష్ణ చేసినన్ని సాహసాలు, ఆయన చేసిన ప్రయోగాలు ఎవ్వరు చేయలేదు అని చెప్పడం ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆయన తన కెరీర్ లో ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో కలిసి పని చేశారు కృష్ణ. అలాగే ఒకే హీరోయిన్ తో పదుల సంఖ్యలో సినిమాలు చేసి రికార్డ్ క్రియేట్ చేశారు కృష్ణ. అయితే కృష్ణ , అలనాటి స్టార్ హీరోయిన్ వాణిశ్రీల మధ్య కొనసాగిన విచిత్రమైన బంధం ఎందరినో ఆశ్చర్యానికి గురిచేసింది. దాదాపు 20కి పైగా చిత్రాలలో కలిసి నటించిన ఈ ఇద్దరూ, ఏనాడూ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదని, కనీసం సెట్‌లో హాయ్, బాయ్ కూడా చెప్పుకునేవారు కాదని వాణిశ్రీ స్వయంగా వెల్లడించారు. దీని వెనుక కారణం ఏమిటన్నది ఒక పెద్ద సస్పెన్స్ ఉంది. పరిశ్రమలో కృష్ణను బోళా మనిషిగా, లోపల ఏదీ ఉంచుకోకుండా మొహం మీదే అనేసే వ్యక్తి అని అందరూ చెప్తుంటారు. ఆయనతో పనిచేసిన అనేక మంది ఈ విషయాన్ని పలు ఇంటర్వ్యూల్లోనూ తెలిపారు. ఏ గొడవలైనా అప్పటికప్పుడు పరిష్కరించే స్వభావం ఆయనదని చెబుతారు.అయితే, వాణిశ్రీ విషయంలో మాత్రం ఆయన పూర్తి భిన్నంగా వ్యవహరించారు. ఎలాంటి మనస్పర్థలు, భేదాభిప్రాయాలు లేకపోయినా, తన కెరీర్ పొడవునా ఆమెను దూరం పెట్టారట కృష్ణ. వాణిశ్రీ, సావిత్రి తర్వాత తెలుగు సినిమాను శాసించిన నటీమణులలో వాణి శ్రీ ఒకరు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, కృష్ణంరాజు, శోభన్‌బాబు వంటి అగ్ర హీరోలందరితోనూ ఆమె పదుల సంఖ్యలో సినిమాలు చేశారు. అద్భుతమైన నటి కావడంతో ఆమె కోసం అప్పట్లో స్టార్స్ కూడా వేచి ఉండేవారు. కృష్ణ–వాణిశ్రీల కాంబినేషన్లో మహాబలుడు, మరుపురాని కథ, కన్నె మనసులు, జగత్ కిలాడీలు, చీకటి వెలుగులు, స్త్రీ జన్మ, అసాధ్యుడు, పచ్చని సంసారం వంటి 20కి పైగా చిత్రాలు వచ్చాయి. అప్పట్లో ఈ జంటను అత్యంత సక్సెస్ ఫుల్ జోడీగా పిలిచేవారు. అయితే వాణిశ్రీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..తన నటనను ఎన్టీఆర్ ఎక్కువగా ప్రశంసించేవారని, అప్పుడప్పుడు కృష్ణంరాజు కూడా పొగిడేవారని తెలిపారు. కానీ ఏఎన్ఆర్, కృష్ణ మాత్రం ఎప్పుడూ బాగా చేశావని గానీ, బాగున్నావని గానీ అనలేదని ఆమె వెల్లడించారు. వయసు అంతరం కారణం కావచ్చు లేదా తాము చిన్న పిల్లలం అనుకుని ఉండవచ్చు, కారణం ఏదైనా తనను ఎవరూ అభినందించలేదని వాణిశ్రీ చెప్పారు. కృష్ణతో కలిసి ఎన్నో సినిమాలు చేసినా, దర్శకుడు షాట్ చెప్పినట్టు చేసేవాళ్ళం తప్ప, ఒకరినొకరు విష్ చేసుకోవడం కానీ, మాట్లాడుకోవడం కానీ జరగలేదని ఆమె స్పష్టం చేశారు. కేవలం వచ్చామా, షూటింగ్ చేశామా, వెళ్లిపోయామా అన్నట్లుగా తమ మధ్య వ్యవహారం సాగిందని వివరించారు. కృష్ణ చాలా మంచివారని, అందరినీ బాగా చూసుకుంటారని, తన సినిమాల కలెక్షన్ల లెక్కలు కూడా ఆయన మైండ్ లో ఉంటాయని, వ్యక్తిగా చాలా గొప్ప మనిషని వాణిశ్రీ ప్రశంసించారు. అయితే, తన విషయంలో మాత్రం ఆ దూరం ఎందుకు ఉండేదో అర్థం కాలేదని తెలిపారు. ఈ మౌనం దాదాపు 30 ఏళ్ల పాటు కొనసాగింది. ఒకానొక సందర్భంలో, 30 ఏళ్ల తర్వాత కృష్ణ వాణిశ్రీకి ఫోన్ చేసి ఒక సినిమాలో నటించమని అడిగారట. ఆ సినిమాలో ఆమె సవతి తల్లిగా నటించాలని, ఆ పాత్ర చివర్లో హీరోకు విషం ఇచ్చి చంపుతుందని కృష్ణ వివరించారట. వాణిశ్రీ ఆ సినిమా కథ విన్న తర్వాత, అలాంటి ప్రతికూల పాత్ర తనకు వద్దని, ఆ మూవీ చేయలేనని కృష్ణకు మొహం మీదే స్పష్టం చేశారు. కృష్ణ మూడు నాలుగుసార్లు అడిగినా, వాణిశ్రీ తన నిర్ణయాన్ని మార్చుకోలేదట. అలా కృష్ణతో తాను మాట్లాడుకుంది ఆ ఒక్కసారేనని, అది తప్ప మరెప్పుడూ మాట్లాడలేదని వాణిశ్రీ వెల్లడించారు.





## ఎవ్వరికీ తెలియని రాగి లడ్డు తయారీ రహస్యం ఇదే.

ఉరుకులు పరుగుల జీవితం.. చాలా మంది బయట ఏది దొరికితే.. ఆ ఫుడ్ తీసుకుంటారు.. చివరకు స్నాక్స్ కూడా బయటవే తెచ్చుకుని తింటారు. అయితే.. కొన్ని ఆహార పదార్థాలను ఇంట్లో తయారు చేసుకుని.. తింటే.. ఆరోగ్యానికి ఆరోగ్యం.. బలానికి బలం చేకూరుతాయి.. అలాంటి స్నాక్స్ లో రాగి లడ్డు ఒకటి.. శరీరానికి పుష్టినిచ్చే ఆహారపదార్థాల్లో రాగి లడ్డు ముందు వరుసలో ఉంటుంది.. రాగి లడ్డు కాల్షియం, ఐరన్, ఫైబర్‌తో కూడిన అత్యంత ఆరోగ్యకరమైన సాంప్రదాయ తీపి పదార్థం. రాగి పిండి, బెల్లం, నెయ్యి, యాలకుల పొడితో వీటిని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఎముకల బలం, రక్తహీనత తగ్గింపు, బరువు తగ్గడంలో సహాయపడే అద్భుతమైన చిరుతిండి ఇదే..రాగి లడ్డు చాలా రుచికరమైనది.. పోషకమైనది. కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యానికి, కండరాల సంకోచాలకు, రక్తం గడ్డకట్టడానికి చాలా అవసరం. రాగి లడ్డు మిల్లెట్లను ఇష్టపడని వారు కూడా ఇష్టంగా తినొచ్చు.. సరైన చిట్కాలను పాటిస్తే ఇంట్లో సులభంగా రాగి లడ్డులను తయారు చేసుకుని తినవచ్చు.

రాగి లడ్డు పర్ఫెక్ట్ రెసిపీ..

తయారీ విధానం:

ముందుగా, రెండు కప్పుల రాగిపిండిని ఒక వెడల్పాటి కడాయిలో తీసుకోండి. ఇందులో ఒకటిన్నర టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి, సన్నని సెగ మీద నిరంతరం కలుపుతూ వేపుకోవాలి. రాగిపిండి మంచి సువాసన వచ్చేంత వరకు వేపడం ముఖ్యం. ఇది మిగిలిన పిండిల మాదిరిగా రంగు మారదు, కాబట్టి జాగ్రత్తగా వేపుకోవాలి. అడుగు అంటకుండా, మాడిపోకుండా చూసుకోవాలి. రాగిపిండి కాస్త వేగుతున్నప్పుడే పావు కప్పు ఎండుకొబ్బరి తురుమును కూడా వేసి వేపాలి. ఇది లడ్డుకు మంచి టెక్స్చర్ అందిస్తుంది. ఇష్టం లేని వారు ఎండుకొబ్బరిని స్కిప్ చేయవచ్చు. రాగిపిండి వేగి, మంచి సువాసన వచ్చిన తర్వాత, స్టవ్ ఆఫ్ చేసి, పిండిని ఒక ప్లేట్లోకి తీసుకోండి.

అదే కడాయిలో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి కరిగించి, అందులో రెండు టేబుల్ స్పూన్ల జీడిపప్పు, రెండు టేబుల్ స్పూన్ల బాదం పప్పు పలుకులు వేసి మీడియం ఫ్లేమ్ మీద ఎర్రగా అయ్యేంత వరకు వేపాలి. వేగిన పప్పులను నేతితో సహా వేపిన రాగిపిండిలో వేసి, చెంచాతో వేడి మీదే బాగా కలపాలి. ఆ తర్వాత, 1/4 టీ స్పూన్ యాలకుల పొడి, రెండు చిటికెల జాజికాయ పొడి వేసి కలపండి. జాజికాయ పొడి అద్భుతమైన రుచినిస్తుంది.

ఇప్పుడు, అదే కడాయిలో రెండు కప్పుల రాగిపిండికి సరిపడా ఒకటిన్నర కప్పు బెల్లం తురుమును తీసుకోండి. బెల్లం నాణ్యతను బట్టి 1/4 కప్పు నుంచి 1/3 కప్పు వరకు నీరు చేర్చవచ్చు. బెల్లాన్ని కరిగించడం మాత్రమే ముఖ్యం, పాకం పట్టనవసరం లేదు. ఇలా కరిగించడం వల్ల బెల్లంలోని మలినాలను తొలగించవచ్చు.. అలాగే బెల్లం రుచి రాగిపిండికి పూర్తిగా పట్టుకుంటుంది. బెల్లం పూర్తిగా కరిగిన తర్వాత, స్టవ్ ఆఫ్ చేసి, పాకాన్ని జల్లెడ పట్టి, రాగిపిండి మిశ్రమంలో వేడి మీదే పోయండి.

రాగి లడ్డులను సాధారణ లడ్డుల మాదిరిగా కాకుండా వేడి మీదే కట్టాలి. చల్లారిన తర్వాత కట్టడానికి రాదు. లడ్డు కట్టడానికి, చేతిని చల్లటి నీళ్లలో ముంచి, చేతికి నెయ్యి రాసుకొని, మిశ్రమం వేడిగా ఉన్నప్పుడే లడ్డులను చుట్టాలి. ఇది చేతిని వేడి నుంచి కాపాడుతుంది. ఒకవేళ ఏ కారణం చేతనైనా లడ్డు సరిగా కట్టకపోతే, కంగారు పడకుండా రెండు చెంచాల వేడినీటిని మిశ్రమంలో కలిపి మళ్లీ ప్రయత్నించండి. ఎక్కువ నీరు పోయకుండా, కేవలం బైండ్ అయ్యేంత వరకు మాత్రమే నీటిని వాడాలి. చేతికి నెయ్యి రాసుకొని లడ్డులు కట్టడం వల్ల అవి చూడటానికి, తినడానికి కూడా బాగుంటాయి.

ఈ రాగి లడ్డులు ఎయిర్ టైట్ డబ్బాలో కనీసం వారం నుంచి పది రోజుల వరకు నిల్వ ఉంటాయి. ఎల్లప్పుడూ ఈ రుచికరమైన, ఆరోగ్యకరమైన రాగి లడ్డులను తప్పక ప్రయత్నించి.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు.. బయటఫుడ్ ను నివారించుకోవచ్చు..



## తింటే ఏం జరుగుతుందో తెలిస్తే మైండ్ బ్లాంకే..



వేసవి వచ్చిందంటే మామిడి పండ్లతో పాటు మార్కెట్లో నోరూరించే మరో పండు పనస. ఆ సువాసన వింటేనే చాలు, తినని వారు కూడా ఒక్క ముక్కైనా రుచి చూడాలనుకుంటారు. రుచిలో తీయగా, గుజ్జు ఎంతో మృదువుగా ఉండే పనస పండులో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఇది అందరికీ మేలు చేయదని, కొందరికి ఈ పండు విషంతో సమానమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంతకీ పనస పండును ఎవరు తినాలి..? ఎవరు దూరంగా ఉండాలి..? అనే విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం.

పోషకాల గని.. ఆరోగ్యానికి సిరి

పనస పండులో నీటి శాతం, పీచు పదార్థం అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనిలోని విటమిన్లు, ఖనిజాలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.ఇందులోని విటమిన్–సి ఇమ్యూనిటీని పెంచి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. పనస పండు పురుషులలో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని, అంగస్తంభన సమస్యలను తగ్గిస్తుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంపై ముడతలు రాకుండా కాపాడుతాయి, జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి దోహదపడతాయి. రక్తహీనత సమస్యతో బాధపడేవారికి పనస ఒక మంచి ఔషధంలా పనిచేస్తుంది.

ఎవరు తినకూడదు..?

రుచిగా ఉంది కదా అని అతిగా తింటే కొన్ని ఆరోగ్య సమస్యలు తప్పవని రీసెర్చ్ జర్నల్ ఆఫ్ ఫార్మసీ అండ్ టెక్నాలజీ వెల్లడించింది.మధుమేహ బాధితులు: పనస పండులో సహజ చక్కెర శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. అందుకే షుగర్ ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి.

జీర్ణ సమస్యలు ఉన్నవారు: పనస పండు తిన్న తర్వాత కొందరిలో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి.

గర్భిణీ స్త్రీలు: గర్భధారణ సమయంలో షుగర్ లెవల్స్ పెరిగే అవకాశం ఉన్నందున గర్భిణీలు పనస పండు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకే తీసుకోవడం ఉత్తమం.

రక్తం గడ్డకట్టే సమస్యలు: బ్లడ్ కోగ్యులేషన్ సమస్య ఉన్నవారు పనస పండు తినకూడదు, ఇది ఆ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే అవకాశం ఉంది.

పనస పండు కేవలం రుచికరమైన పండు మాత్రమే కాదు, అది ఒక ఔషధం కూడా. అయితే ఏదైనా అతిగా తింటే నష్టమే. ఆరోగ్యంగా ఉన్నవారు కూడా మితంగా తీసుకుంటేనే పనస ప్రయోజనాలను పూర్తిగా పొందగలరు. మీకు ఏవైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉంటే నిపుణులను సంప్రదించిన తర్వాతే ఈ పండును మీ డైట్‌లో చేర్చుకోండి.

## వెనక్కి తగ్గిన తుషార.. శ్రీలంక బోర్డుకు క్షమాపణలు..

శ్రీలంక క్రికెట్ బోర్డుకు ఆ దేశ స్టార్ పేసర్ నువాన్ తుషార క్షమాపణలు చెప్పాడు. ఐపీఎల్‌లో ఆడేందుకు అవసరమయ్యే నిరభ్యంతర పత్రం ఇవ్వనందుకు శ్రీలంక క్రికెట్ బోర్డ్‌పై తుషార కోర్టుకెక్కాడు. తాజాగా ఆ కేసును వాపసు తీసుకున్నాడు. అంతేకాకుండా క్షమాపణలు కూడా చెప్పాడు. బోర్డుకు ఇబ్బంది కలిగించి ఉంటే క్షమించాలని ఈమెయిల్ పంపించాడు తన పట్ల శ్రీలంక క్రికెట్ బోర్డు పారదర్శకంగా వ్యవహరించలేదని, తనకు న్యాయం జరగాలనే కారణంతోనే కేసు వేసినట్టు తుషార పేర్కొన్నాడు. కేసు వేయడం వల్ల ఇబ్బంది కలిగి ఉంటే క్షమించాలని తాజాగా విజ్ఞప్తి చేశాడు. క్రికెట్ బోర్డుకు సహకరించేందుకు సిద్ధమని తెలిపాడు. ఈ పరిణామంతో తుషార కెరీర్‌పై ఉన్న అనిశ్చితి తగ్గే అవకాశం కనిపిస్తోంది. మళ్లీ జాతీయ జట్టులో అతడికి ఛాన్స్ లభించే అవకాశాలు మెరుగయ్యాయి

ఫిట్‌నెస్ టెస్ట్‌లో పాసయ్యే ఆటగాళ్లకే ఐపీఎల్‌లో ఆడేందుకు అవకాశం కల్పిస్తామని ఇటీవల శ్రీలంక క్రికెట్ బోర్డ్ షరతు పెట్టింది 31 ఏళ్ల తుషార.. శ్రీలంక క్రికెట్ బోర్డ్ పెట్టిన ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిలయ్యాడు. దీంతో అతడికి క్రికెట్ బోర్డ్ ఎన్‌ఓసీ ఇవ్వలేదు. కాగా, 2024లో ముంబై ఇండియన్స్ తరఫున తుషార ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. గతేడాది నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడుతున్నాడు.








Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 . email:kvp6858@gmail.com, website :www.crimecounter.In